# కేంద్రం ఇచ్చింది, తెచ్చేది ఏమీ లేదు...

**-బిజెపి జూటా పార్టీ, కాంగ్రెస్ దివాలా పార్టీ అంటూ ఎద్దేవా : మంత్రి మల్లారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12, ప్రభాతవార్త**

కేంద్రం ఇచ్చింది ఏమి లేదని, ఇక తెచ్చేది కూడ లేదని, బిజెపి జూటా పార్టీ అని, కాంగ్రెస్ దీవాల పార్టీని అని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లిలో నిర్మించిన మేడ్చల్ జిల్లానూతన కలెక్టరేట్ భవనాన్ని సందర్శించి ఆ తరువాత విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 37వేల కోట్లు ఖర్చు చేసిందని, కేంద్రం ఖర్చు చేసింది కేవలం 5వేల కోట్ల రూపాయలు అంటూ విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ది చేస్తుందని, బిజెపి మాటలలో వాస్తవం లేదన్నారు. ఇక రెండేళ్ల పాలన చేసేది ఏమి లేదంటూ విమర్శించారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరని మల్లారెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## స్వతంత్ర వజ్రోత్సవాల ర్యాలీని విజయవంతం చేయాలి : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుల త్యాలను స్మరించుకుంటూ దేశ సమైక్యతను చాటేందుకు శనివారం నిర్వహించనున్న ర్యాలీని విజయతంతం చేయాలని జిల్లా ఎస్పీ నంద్యా కోటిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతు స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా వికారాబాద్ జిల్లా పోలీస్ వ్యవస్థ ఆధ్వర్యంలో ఎంఆర్పీ చౌరస్తా నుంచి బ్లాక్‌గ్రౌండ్ వరకు నిర్వహించనున్న ర్యాలీలో ప్రజలు, యువత భారీగా తరలివచ్చి పాల్గొనాలని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన ఎందరో మహానరుభావులు వారి యొక్క కష్ట నష్టాలను ఓర్చి వారి విలువైన జీవితాలను త్యాగం చేసి స్వతంత్రం తీసుకుకొచ్చిన మహనీయులను స్మరిస్తూ స్వతంత్ర ఉద్యమాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆ మహనీయుల యొక్క దారుల్లో నడుచుకుంటూ దేశానికి మనవంతు సాయం చేయాలని, అలాగే ప్రతి ఒక్కరు దేశ చరిత్రను తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా అవసరం ఉందన్నారు. అలాగే దేశభక్తితో స్వతంత్ర పోరాట ఘట్టాలను స్మరించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనదని, అందులో భాగంగా శనివారం నిర్వహించే ర్యాలీలో భారీ ఎత్తున ప్రజలు, యువత పాల్గొనాలని తెలిపారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విద్యార్థినుల మధ్య రాఖీ పండుగను ఘనంగా జరుపుకుంటున్న మంత్రి సబితారెడ్డి,ఎమ్మెల్యే కాలే యాదయ్య



మంత్రి మల్లారెడ్డికి రాఖీ కడుతున్న ప్రజాప్రతినిధులు

# ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

**చేవెళ్ల మండలంలో**

**చేవెళ్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** జాతీయ సమైక్యతకు ప్రతికగా రక్ష బంధన్ నిలుస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి వెల్లడించారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో బాగంగా శుక్రవారం రక్ష బంధన్‌ను చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాల విద్యర్థిను మద్య చేశారు. చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్యకు విద్యార్థినుల రాఖీకి కట్టి పండుగను ఘనంగా చేసుకున్నారు. విద్యార్థినులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి విద్యార్థినులు మంచిగా చదువుకుని పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యార్థుల కోసం మద్యాహ్న బోజనంను నాణ్యతగా అందజేస్తున్నామన్నారు. మహిళ విద్యకు సిఎం కెసిఆర్ విశేషంగా పాటుపడుతన్నారన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో సౌకర్యాలను కల్పిస్తూ విద్యాభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. సిఎం కెసిఆర్ తెలంగాణలో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్‌లతో ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసి మహిళల విద్యాకు మొదటి ప్రాదాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే కాలే యాదయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రాజ్‌కుమార్, అర్ఐ రాజేష్, నాయకులు రంగారెడ్డి, చింటూ, దండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ మండలంలో**

**మేడ్చల్ ఆగస్టు12, ప్రభాతవార్త :** అన్నా చెల్లెలు, అక్క తముళ్ల ఆత్మీయ అనుబంధానికి రాఖీ పౌర్ణమి ప్రతీక అని ఎంపిపి వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి అమ్మగారి శైలజవిజయానందం రెడ్డిలు అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, టిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ మర్రి రాజశేఖర్ రెడ్డిలకు వారి నివాసంలో రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి, జడ్పిటిసి మాట్లాడుతూ.. అక్కా తమ్ముళ్ల, అన్నా చెల్లెళ్ల వెల కట్టలేని ఆప్యాయతలు, అనురాగాలకు ఈ పండుగ నిలువెత్తు నిదర్శనమన్నారు. అనంతరం మంత్రి చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ.. రక్షా బందన్‌ను కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సావాలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు అమ్మగారి విజయానందరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీర్లపల్లి రాజమల్లా రెడ్డి, డాక్టర్ ప్రతీరెడ్డి, శామీర్ పేట మండల జడ్పిటిసి అనితలాలు, మండల మహిళా అధ్యక్షురాలు సిద్ది రమాదేవి, నూతనకల్ గ్రామ సర్పంచ్ చిన్నోళ్ల కవితాజీవన్, కో ఆప్షన్ సభ్యురాలు, రుక్సా నాయూనిస్ పాషాలతో పలువురు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా పోచమ్మ బోనాలు



ఘనంగా బోనాల ఊరేగింపు.

**కొందుర్గు, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :**

మండల కేంద్రంలోని పోచమ్మ దేవతకు భక్తి శ్రద్దలతో ఆనందోత్సవాల మధ్య ఘనంగా బోనాల వేడుకలను నిర్వహించారు. శుక్రవారం బోనాలను పురస్కరించుకొని గత రెండు మూడు రోజులుగా పోచమ్మ దేవాలయాన్ని శుభ్రం చేసి పచ్చని తోరణాలు కట్టి రంగు రంగుల విద్యుత్ ద్వీపాలతో ఆలంకరించారు. భక్తి పాటలతో గ్రామం మారుమ్రోగిపోయింది. బోనాల సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి భక్తులు దేవాలయానికి వచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కుబడిని తీర్చుకున్నారు. కొందరు కోడి పూంజులు, మేకలతో వచ్చి ప్రదక్షణలు చేసి అమ్మవారికి సమర్పించారు. మళ్లీ సాయంత్రం గీత కార్మికులు సంప్రదాయ వేషదారణతో గటం కడవను ఎత్తుకొని మేళతాలలతో పాటలు పాడుతూ ఆటలు ఆడుకుంటూ ర్యాలీగా వచ్చి అమ్మవారికి కల్లును నైవేద్యంగా సాకా పోసి గ్రామమంతా సుఖతాంతులతో ఉండేలా చూడాలని, ఈ సంవత్సరం పసిడి పంటలు అమృద్ధిగా పండేలా చూడాలని అమ్మవారిని ప్రార్థంచిరు. ఆనంతరం మహిళలు తెలంగాణ సంప్రాదాయ పద్దతిలో ఎంతో ఆందంగా ఆలంకరించి బోనాలను నెత్తిన ఎత్తుకొని శివసత్తులు ముందు రాగా వారినిఅనుసరిస్తూ బోనాలు వచ్చి పాటలు పాడుకుంటూ పప్రదక్షణలు చేస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించారు. పోలీసులు పర్యావేక్షించారు. ఈ ఉత్సవాలలో గ్రామ సర్పంచి ఆదిలక్ష్మి యాదయ్య, వైఎస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ఖన్నా, ఎండోమెంట్ ఛైర్మన్ గోపాల్, ఎంపీటీసీలు దేవమ్మ, ఇస్తారమ్మలతో పాటు పంచాయతీ సభ్యులు బీజేపీ నాయకులు, కె. లక్ష్మయ్యగౌడ్, శ్రీశైలం, ఇసారి సత్యనారాయణ, శంకర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



పోతురాజుల ఆటపాటలు

## సిఎం పర్యటనకు ఏర్పాట్లు

**- పరిశీలించిన మంత్రి సబితారెడ్డి**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి సబితారెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి కేసీఆర్ వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 16న ప్రారంభించనున్న కలెక్టర్ కార్యాలయ సమూదాయాన్ని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి శుక్రవారం పరిశాలించారు. ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, పట్నం నరేందర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నిఖిల, ఎస్‌పి కోటిరెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రదపటేల్, జెడ్పి వైస్ చైర్మన్ విజయ్‌కుమార్‌లతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమావేశం నిర్వహించారు. సభ స్థలి ఏర్పాటు, పార్కింగ్, ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం బహిరంగ సభ స్థలం, వేధికలను పరిశీలించి మంత్రి పలు సూచనలు చేశారు. నియోజకవర్గాల వారీగా వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మినిట్ టూ మినిట్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఒక్కో విభాగానికి జిల్లా స్థాయి అధికారులను నియమించి నిశితంగా పరిశీలించాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు. అధికారులు అందరు కార్యక్రమానికి సంబంధించిన వివరాలను మ్యాపుల ద్వార మంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు మరో మూడు రోజులు మిగిలి ఉండటంతో పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

## దళిత బాంధవుడు సిఎం కెసిఆర్



దళితబంధు యూనిట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే

**బొంరాస్‌పేట్, ఆగస్టు12 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రారంభించిన దళితబంధు పథకం ద్వార నూతన మండలం దుద్యాల్‌కు మంజూరైన యూనిట్లను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి లబ్ధిదారులకు శుక్రవారం నాడు అందించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ దళిత బాంధవుడు సీఎం కేసిఆర్ అని, దళితుల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ వారు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో దళితబంధును ప్రారంభించిన కేసిఆర్ దళిత బాంధవుడయ్యారని అయన అన్నారు. దుద్యాల్ మండలానికి చెందిన శ్రీనివాస్‌కు దళితబంధు యూనిట్ ద్వార మంజూరైన 10లక్షల రూపాయలతో నూతన కారును కొనుగోలు చేసుకున్న యువకునికి కారును ఎమ్మెల్యే అందించారు. తమకు దళితబంధు యూనిట్ మంజూరు చేయడంపట్ల ఎమ్మెల్యేకు లబ్దిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ తాలుక యూత్ అధ్యక్షులు నరేష్ గౌడ్, ఎంపిటీసి ఎల్లప్ప, బిసి సెల్ అధ్యక్షులు రవిగౌడ్, సోమ్‌నాథ్, ఫరీద్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు

**శామీర్‌పేట, ఆగస్టు 12, ప్రభాతవార్త :**



తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు జరిగిన దృశ్యం

తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో 351వ శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు రెండవ రోజు శుక్రవారం జరిగాయి. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ఆరాధన ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్‌విఎల్ఎన్ మూర్తి ఆద్వర్యంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు జరుగుతున్నాయి. శ్రీగాయిత్రీమాత అమ్మవారిని, శ్రీరాఘవేంద్రస్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ భవనాన్ని సందర్శించిన మంత్రి, ఎమ్మెల్సీ, కలెక్టర్

**-30ఎకరాల్లో 56.20కోట్లతో నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనం**

**-17న సిఎం కెసిఆర్ రాక**

**-ఏర్పాట్లు సిద్ధం చేయాలన్న మంత్రి**



అంతాయిపల్లిలోని నిర్మించిన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని సందర్శించి పరిశీలించి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కలెక్టర్ హరీశ్, పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నూతన కలెక్టరేట్ భవనాన్ని సందర్శించి పరిశీలించిన మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జిల్లా కలెక్టర్ హరీశ్, తదితరులు

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 12, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనంను ఈ నెల 17వ తేదీ సిఎం కెసిఆర్ విచ్చేసి ప్రారంభిస్తున్నందున సంబంధిత అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ఆదేశించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం (తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో) అంతాయిపల్లిలో నిర్మించిన జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జిల్లా కలెక్టర్ హరీశ్‌లతో కలిసి మంత్రి మల్లారెడ్డి భవనాన్ని సందర్శించి పరిశీలించారు. అన్ని విభాగాల గదులను తిరిగి వారు పరిశీలించారు. ఈ సందర్భంగ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని సిఎం కెసిఆర్ 17న ప్రారంభిస్తున్నందున పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అంతాయిపల్లిలో 30ఎకరాల్లో 56.20కోట్లతో నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో నిర్మించటం జరిగిందన్నారు. సిఎం ప్రారంభిస్తున్నందున పనులు పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండ పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఉండి ఏర్పాట్లు చేయాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటాలని సూచించారు. సభావేధిక ఏర్పాట్లపై పరిశీలించి చర్చించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల ప్రజలు వచ్చేందుకు నూతనంగ నిర్మించిన కలెక్టరేట్ భవనం ఎంతో సౌలభ్యంగ ఉంటుందన్నారు. ఔటర్‌రింగురోడ్డుకు చేరువలో అందుబాటులో ఉంటుందన్నారు. అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక గదుల నిర్మాణం జరిగినట్లు తెలిపారు. 17న ప్రారంభోత్సవం సందర్భంగ పెద్ద ఎత్తున మోటర్‌సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు, అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశానికి సుమారు 12వేల మంది జిల్లా నుంచి పాల్గొంటారని భావిస్తున్నట్లు ఆయన వివరించారు. ఏలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని మంత్రి మల్లారెడ్డి అధికారులకు సూచించారు.

**-అధికారులు బాధ్యతాయుతంగ వ్యవరించాలి..జిల్లా కలెక్టర్ హరీశ్**

శామీర్‌పేట మండలం (తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని) అంతాయిపల్లిలో నిర్మించిన నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ తరువాత మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులతో కలిసి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించటానికి 17న సిఎం కెసిఆర్ విచ్చేస్తున్నందున జిల్లా స్థాయి అధికారులు అందరు కూడ అప్పగించిన పనులను బాధ్యతాయుతంగ వ్యవరించి పూర్తి చేయాలని కలెక్టర్ హరీశ్ ఆదేశించారు. నూతన కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ది అధికారిణి పద్మజారాణిని నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. జిల్లా అటవీశాఖ అధికారి అశోక్‌కుమార్ కలెక్టరేట్‌లోని ఆవరణలో, ఆయా ప్రదేశాల్లో మొక్కలు నాటాలని సూచించారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండ చూడాలని, జనరేటర్ కూడ అందుబాటులో పెట్టాలన్నారు. ప్రోటోకాల్ విషయంలో విఐపిలు, వారికి సంబంధించిన వాటిని కీసర ఆర్డీఓ రవి చూస్తారన్నారు. కలెక్టరేట్ భవనంతో పాటు పరిసరాల శానిటైజేషన్, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగ ఉండేలా పూర్తి బాధ్యత డిపిఓ రమణమూర్తి చూడాలన్నారు. కలెక్టరేట్ చుట్టుపక్కల పూలమొక్కలతో అలంకరించాలని ఉద్యానవన అధికారిణి నీరజాగాంధీకి సూచించారు. సిఎం వేధిక వరకు పూలమొక్కలతో అలంకరించాలన్నారు. ఐఅండ్‌పిఆర్ మైక్ సౌండ్‌సిస్టమ్ ఏర్పాట్లను చూడాలన్నారు. డిఎస్ఓకు టీ, స్నాక్స్ ఏరానపట్లు చేయాల్సిందిగా సూచించారు. అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగ వ్యవరించి విజయవంతం చేయాలని కలెక్టర్ హరీశ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఈఅండ్‌సి గణపతిరెడ్డి, ఇంటలిజెన్స్ ఎస్పీ ఎన్.వి.కృష్ణారావు, జిల్లా అదనపు కలెక్టర్లు శ్యాంసన్, లింగ్యానాయక్, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి పద్మజారాణి, జడ్పీ సిఇఓ దేవసహాయం, డిపిఓ రమణమూర్తి, ఆర్‌అండ్‌బి ఈఈ శ్రీనివాస్, ఎస్ఈ శ్రీనివాస్‌రావు, ఉద్యానవన అధికారి నీరజాగాంధీ, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, జడ్పీవైస్‌చైర్మన్ వెంకటేశ, శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతను చాటిచెప్పే సమయం ఇదీ

**- బిజెపి యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు బుల్బుల్ మిశ్రా**

**- బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో భారీగా తిరంగ యాత్ర**

**షాద్‌నగర్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :**

ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలంగా సిద్ధించిన స్వాతంత్ర్యం 75 సంవత్సరాలు పూర్తి కావడంతో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆజాదీ కా అమృత్ కార్యక్రమాలను చేపట్టి దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం చాలా గర్వంగా ఉందని, ఆయన పిలుపు మేరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా ఆజాదీకా అమృత్ కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని బీజేపీ యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు బుల్బుల్ మిశ్రా తెలిపారు. శుక్రవారం బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో తిరంగ యాత్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు బుల్బుల్ మిశ్రానియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. షాద్‌నగర్ రైల్వేస్టేషన్ సమీపం నుంచి పట్టణ ముఖ్యకూడలీల్లో తిరంగ యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు బుల్బుల్ మిశ్రా మాట్లాడుతూ... మోడీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ కార్యాక్రమంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకొని, వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని ఆమె కోరారు. మోడీ ఆలోచన విధానంతో దేశం సర్వతో ముఖాభివృద్ధిగా పయనిస్తుందని, 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకోవాలని అందుకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను యువత దిగ్విజయంగా కొనసాగించాలని అన్నారు. షాద్‌నగర్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. అదేవిధంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... అమరులైన మహనీయులు తిలక్‌జీ, నేతాజీ ఇంకా ఎందరో మహానుభావులను గుర్తు చేసుకోవాల్సిన సమయం ఇదని ఆయన గుర్తు చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవం దిగ్విజయంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్న యువకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యువకులంతా ఏకమై దేశ ఐక్యతను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు మహేందర్‌రెడ్డి, యదీష్, ఆశోక్, రణదీర్‌గౌడ్, మనోహార్‌రెడ్డి, వంశీకృష్ణ, చెట్ల వెంకటేష్, రిషికేష్, ఆకుల ప్రదీప్, నర్సింహాయాదవ్, మల్లేష్‌యాదవ్, నాగరాజు, సుదాకరప్ప, శ్రీశైలం, ప్రవీణ్, ఆశోక్, ప్రదీప్, భరత్ పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

## ఆజాదీకా గౌరవ్ యాత్ర ముగింపు



ముగింపు యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి, నేతలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** గత మూడు రోజుల క్రితం తాండూరులో ప్రారంభమైన ఆజాదీకా గౌరవ్ యాత్ర శుక్రవారం వికారాబాద్‌లో ముగిసింది. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహాన్‌రెడ్డి నాయకత్వంలో తాండూరు నుండి ప్రారంభించిన గౌరవ్ యాత్ర కోడంగల్, పరిగి మీదుగా వికారాబాద్ కలెక్టరేట్ వరకు కొనసాగింది. శుక్రవారం నస్కల్ మీదుగా వికారాబాద్ పట్టణానికి చేరుకున్న యాత్ర ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ యాత్రకు మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొని యాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు ప్రాణాలు అర్పించారని కొనియాడరు. 75ఏళ్ల స్వతంత్ర్య భారత దేశంలో ప్రజలు స్వేచ్ఛ, హక్కులను పొందాలని కోరారు.

## నేడు జిల్లాలో ఫ్రీడమ్ ర్యాలీ : జిల్లా కలెక్టర్ హరీశ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12, ప్రభాతవార్త :**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ శనివారం 13న ఫ్రీడమ్ ర్యాలీని నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పిలుపునిచ్చారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగ ర్యాలీని విజయవంతంగ నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాల్టీలు అన్ని ప్రాంతాల్లో ర్యాలీలో మువ్వన్నెల జెండాలతో ప్లకార్డులతో యువకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ప్రజలు పాల్గొనాలని సూచించారు. ఆ తరువాత మూడు రంగుల బెలూన్స్ గాలిలోకి వదలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖల అధికారులు చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగ ఫ్రీడమ్ ర్యాలీని అన్ని చోట్ల విజ యవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## ముప్పు శ్రీనివాస్ రెడ్డికి రాఖీ కట్టిన సీతక్క



**నాగారం ఆగస్టు12,ప్రభాతవార్త :**
సోదర,సోదరీమణుల ఆత్మీయ అనుబంధానికి ఆప్యాయతకు అద్దం పట్టేది రాఖీ పౌర్ణమి అని ఎమ్మెల్యే సీతక్క అన్నారు.శ్రావణ జంధ్యాల రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం తన అనుచరులతో సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎమ్మెల్యే సీతక్క ముప్పు శ్రీనివాస్ రెడ్డికి రాఖీ కట్టి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి,సీతక్కదీవెనలు తీసుకొని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముప్పు రామారావు,వినోద్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,అభినయ్ గౌడ్,కార్తీక్ రెడ్డి, కిషోర్,మణి,సతీష్,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద రాఖీ పండుగ



పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ కొండల్ రెడ్డికి రాఖీ కట్టిన మహిళా కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ బి. కొండల్ రెడ్డికి మున్సిపల్ మహిళా సిబ్బందితో పాటు పలువురు మహిళా కౌన్సిలర్లు శుక్రవారం రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ అర్ర సురేశ్‌కు మహిళా కౌన్సిలర్లు, మహిళా సిబ్బంది రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బి. కొండల్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా పండుగ నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బద్దం మమతరాణి, సుధాలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, హైదరాబాద్ వాటర్ వర్క్స్ డీజీఎం కార్తిక్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ నర్సింహులు, టీఆర్ఎస్ నాయకులు అబ్బవతి నర్సింహా, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేందర్, బిల్ కలెక్టర్లు మధు, లక్ష్మి, రాజు, నర్సింహా రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంతో విద్యార్థులకు విజ్ఞాన సముపార్జన

-ఏయూలో భారత గ్రంథాలయ సైన్స్ వేడుకలు



ఏయూలో రంగనాథన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విసి రాంచంద్రం తదితరులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఇండియన్ లైబ్రేరియన్ సైన్స్ వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్ర వేత్త-లైబ్రేరియన్ స్వర్గీయ డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ 130 వ జయంతి సందర్భంగా ఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామచంద్రంతో పాటు పలువురు విభాగాధిపతులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా విసి రాంచంద్రం మాట్లాడుతూ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు గ్రంథాలయాన్ని వినియోగించుకుంటే జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు పరిశోధనలో నైపుణ్యత సాధించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ జి.విష్ణుమూర్తి, అకాడమిక్ సమన్వయకర్త ఎం.శ్రీనివాస్‌రావు, అధ్యాపకులు ఎన్.సునీత,కె.రజనీలతో పాటుగ్రంధపాలకులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో సోదరులకు రాఖీలు కడుతున్న అక్కాచెల్లెలు

**ఘట్‌కేసర్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సోదరి సోదరుల అనురాగానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో రాఖీ పండుగ సందర్భంగా అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు కలుసుకొని పండగను ఆనందోత్సహాలతో నిర్వహించుకున్నారు. అన్నదమ్ములకు, అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. సోదరులు తమ అక్కా, చెల్లెళ్లకు రాఖీ సందర్భంగా పలు రకాల కానుకలను సమర్పించుకొని ఆశీస్సులు పొందారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న మహిళలు తమ సోదరుల ఇళ్లకు చేరుకొని ఆప్యాయంగా మాట్లాడి రాఖీ కట్టారు. గురుకులాల హాస్టళ్లలో ఉన్న బాలురకు తమ అక్కాచెల్లెళ్లు వచ్చి రాఖీ కట్టి అనురాగాన్ని చాటుకున్నారు. హాస్టళ్లలో ఉన్న బాలికల చేత సోదరులు వచ్చి రాఖీలు కట్టించుకొని వెళ్లారు. ఘట్‌కేసర్ పట్టణంలో రాఖీ, మిఠాయి దుకాణాలు కొనుగోలు దారులకు కిటకిటలాడాయి. రక్షాబంధన్ సందర్భంగా ప్రతిఇంట్లో సోదరి, సోదరుల సందడి నెలకొంది. పండుగ సందర్భంగా ప్రజల రాకపోకలతో జాతీయరహదారితో పాటు ఇతర రోడ్లపై వాహనాల రద్దీ విపరీతంగా ఏర్పడింది.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

**నాగల్‌గిద్ద, ఆగస్టు 12, ప్రభాతవార్త:** సైబర్ కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రతిభ చాటిన మండలంలోని మోర్గి మోడల్ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ రమేష్ బహుమతులు అందించి సన్మానించారు. సంగారెడ్డిలో కింగ్స్ ప్యాలెస్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు అధికారులు విద్యార్థులకు, కళాశాల బాధ్యులను సన్మానించినట్లు ప్రిన్సిపాల్ రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులుప సైబర్ కాంగ్రెస్‌లో కళాశాల విద్యార్థులు సాయి ప్రసాద్, భవానిలతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు నాగరాజులను జిల్లా అదనపు కలెక్టర్ రాజర్షిషా సన్మానించినట్లు పేర్కొన్నారు.

## పురప్రముఖులకు కళాశాలల సన్మానం

**కంది, ఆగస్టు 12, ప్రభాతవార్త:** వజ్రోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని కాశీపూర్ గ్రామంలో ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో పుర ప్రముఖులను ఘనంగా సన్మానించారు. కాశీపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖులను సన్మానించి, మొక్కలను నాటారు. కార్యక్రమంలో కళాశాల డీనన డాక్టర్ కో శ్రీనివాస్‌కుమార్, డాక్టర్ యం పద్మ, ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ సిహెచ్ బాలచంద్, దత్తత గ్రామ చైర్మన్ డాక్టర్ కె చరిత కుమార్, అసిస్టెంటన ప్రొఫెసర్ డాక్టర్ కె కిన్, గ్రామ ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





సదాశివపేటలో రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నేతలు



సదాశివపేటలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రాఖీ కడుతున్న దృశ్యం



సిర్గాపూర్‌లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి రాఖీ కడుతున్న విద్యార్థినిలు

# గ్రామ గ్రామాన ఘనంగా రాఖీ పర్వదినం

**పుల్కల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రాఖీ పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్నా తమ్ముళ్లను అక్కా చెల్లెళ్లు రాఖీలు కట్టి నోటిని తీపి చేయగా సోదరులు బహుమతులను అందచేసి సోదరిని ఆశీర్వదించారు. మండలంలోని శివంపేట, చక్రియ, సుల్తాన్‌పూర్, సరాపల్లి, పోచంపల్లి, బొమ్మారెడ్డి గూడెం తదితర గ్రామాల్లో పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు.

**సదాశివపేటలో...**
**సదాశివపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:** శుక్రవారం అంబేద్కర్ విగ్రహంవద్ద ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు మహిళా సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింతగోపాల్, ఎస్ఐ సుదర్శన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతగోపాల్ మాట్లాడుతూ ప్రజా సంఘాల అధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు చింత సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, శ్రీవాణి, నాయకులు సురేఖ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్‌గౌడ్, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు శ్రీశైలం, ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలలో...**
**సదాశివపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:** శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులో కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి వీరేశంల అధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ పాఠశాలలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి రాఖీ కట్టి పిల్లలందరికి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అమరుల త్యాగాలను గుర్తు చేసుకుని రాఖీ పండగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీలమల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, పట్టణ యువత నాయకులు కార్తీక్ యాదవ్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ ప్రిన్సిపాల్ రూపరెడ్డి, పాఠశాల సిబ్బంది, పట్టణ టిఎల్ఎఫ్ సెక్రటరి శైలజ, రత్నమాల పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో...**
**ఝరాసంగం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఆస్పత్రి వైద్యాధికారి మాజీద్, మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఆస్పత్రి సిబ్బందికి ఎంతో సహయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. అన్న చెల్లెళ్ళ బంధం ఇలాగే కొనసాగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, వైద్యులు గోపి, హరీష్, మధు, సిఎచ్ఓ సుదర్శన్, సూపర్ వైజర్ మారుత, సంతోషమ్మ, పాత్రికేయులు సుధాకర్, సంగన్న, నర్సిములు, మహేష్, చిరంజీవి, వెంకట్, మక్తబాయ్ చందు, రబ్బానీ పాల్గొన్నారు.

**సిర్గాపూర్‌లో...**
**సిర్గాపూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. అనంతరం టీచర్లు, విద్యార్థినిలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్ రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు, ఉప సర్పంచ్ రాజు, నాయకులు యాధవరావు, ప్రిన్సిపాల్ లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాయికోడ్ మండలంలో...**
**రాయికోడ్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రాఖీ పండగను ఘనంగా జరుపుకున్నారు. తమ తమ ఇండ్లలో ఉదయం సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టి నోటిని తీపి చేశారు. ఈ సందర్భంగా సోదరులు సోదరీమణులకు నగదు బహుమతులను అందించి ఆశీర్వచనాలు చేశారు. ఉద్యోగం, వ్యాపారం, చదువుల నిమిత్తం గ్రామాల నుంచి వలస వెల్లిన వారు తమ గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని చెప్పవచ్చు.



కంగ్టి ఎంపీడీఓకు రాఖీ కడుతున్న ఎంపీపీ

**ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాలలో...**
**మునిపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాలలో వృక్షా బంధన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు ఎండి ఖరోద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులు వృక్షాలకు రాఖీలు కట్టారు. అలాగే విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించామని ఆయన తెలిపారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోవ్సంఆగస్టు 15 నాడు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినయ్, గోపాల్, ప్రీతి, పీటీఎస్ యాదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



రాయికోడ్‌లో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



పుల్కల్‌లో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

**కంగ్టిలో...**
**కంగ్టి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
కంగ్టి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ ఛాంబర్‌లో రాఖీపౌర్ణమి పర్వదినం సందర్భంగా డిఎల్పీఓ, ఎంపీడీఓ, ఎంపీఓ, తాహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్లు రాఖీలను ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి కట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముజఫరొద్దీన్, ఎంపీఓ ఇబ్రహీం, తాహసిల్దార్ శ్రీనివాస్ రావు, డిప్యూటీ తాహసిల్దార్ హైమద్ పాల్గొన్నారు.



జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి చైతన్య పరుస్తున్న గీతం విద్యార్థులు

## కైలాష్ సత్యార్థికి గీతం ఫౌండేషన్ అవార్డు

**పటాన్‌చెరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** గీతం 42వ ఫౌండేషన్ అవార్డు-2022 ను నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థికి ఇవ్వనున్నారు. ఈ నెల 13న (శనివారం) నిర్వహించనున్న గీతం 42వ వ్యవస్థాపన దినోత్సవ వేడుకలలో కైలాష్ సత్యార్థికి ఈ అవార్డుతో పాటు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా పది లక్షల రూపాయల చెక్కును అందజేయనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద్ సిద్దవట్టం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. గీతం ఫౌండేషన్ అవార్డును వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి కోట్ల రూపాయల మూలధన నిధితో స్థాపించినట్టు ఆయన చెప్పారు. గీతం ప్రధాన కేంద్రమైన విశాఖపట్నంలో ప్రతి ఏటా నిర్వహించే గీతం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్య, ఆర్థికశాస్త్రం, సైన్స్, సాహిత్యం, లలిత కళలు, ప్రజాసేవ వంటి రంగాలలో ఆయా వ్యక్తులు అందించిన ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేస్తున్నట్టు వీసీ వివరించారు.

**ఆజాదీకా అమృత్ మహోత్సవ్...**
భారదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లవుతున్న సందర్భంగా, ప్రభుత్వ పిలుపుమేరకు గీతమ్‌లో "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" సంబరాలను నిర్వహించారు. జాతీయ జెండా, ఫ్లకార్డులను చేతబూనిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ జెండా ఊపి ప్రారంభించగా, స్టూడెంట్ లైఫ్ సీనియర్ మేనేజర్ సమీర్ ఖాన్ పర్యవేక్షించారు. సీఎస్ఈ, సివిల్ విభాగాధిపతులు ప్రొఫెసర్ ఎస్ ఫణికుమార్, ప్రొఫెసర్ బి శివరామకృష్ణ, ప్రసాద్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## జెండా పండుగను ప్రతి ఒక్కరూ నిర్వహించాలి

ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్

**నారాయణఖేడ్ ఆగస్టు 12 ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ జెండా పండుగ కార్యక్రమం ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకోవాలని ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో జర్నలిస్టులతో రాఖీ పండుగ కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కిలకమైందన్నారు. అనంతరం మెప్మా, మున్సిపల్ సిబ్బంది జర్నలిస్టులకు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరత్‌సింగ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్.ఐ. వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, మున్సిపాల్ ఛైర్మన్ రుబీనా నజీబ్, ఉప ఛైర్మన్ పరశురాం, జర్నలిస్టులు శ్రీకాంత్ కులకర్ణి, మాణిక్‌ప్రభు, జీవన్‌రావు, వెంకటేశం, శ్రీనివాస్, అలీం, మధుసూదన్‌రెడ్డి, రమేష్, అమృత్, పండరి, రవి, విఠల్, భూమయ్య, రవీందర్, డానియల్, వజీద్, మజర్‌ఖాన్, చోటు, జనార్ధన్, అసిఫ్‌పటేల్, రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

**పుల్కల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మండల కాంగ్రెస్ శుక్రవారం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన హామీలను అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి హామీలు అమలు కాకపోతే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాఖీపర్వదినాన్ని పురస్కరించుకుని సమ్మెలోఉన్న వీఆర్ఏలకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## రాయికోడ్‌లో 19వ రోజు వీఆర్‌ఏల సమ్మె

**రాయికోడ్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాయికోడ్‌లోని తహసీల్దార్ కార్యాలయం ముందు రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు వీఆర్ఏలు నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారంతో 19వ రోజుకు చేరుకుంది. వీఆర్ఏల దీక్షకు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సతీష్‌పాటిల్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన హామీలను అమలు చేసేందుకు కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు. 19 రోజులుగా వీఆర్ఏలు దీక్షల్లో పాల్గొనడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విచారం వ్యక్తం చేశారు. సిఎం చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేశం, రాజన, తుకారాం, వెంకట్, వీరన్న పాటిల్, అంజిరెడ్డి, వీరేశం, ఉమేష్, అమృత్, ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## తొట్టెల పలహారంకు రూ. 50 వేల ఆర్థికసహాయం

**గుమ్మడిదల, ఆగస్టు 12, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో ఎస్సీ కాలనీలో ఆగస్ట్ 14 ఆదివారం రంగ రంగ వైభవంగా జరగబోయే బోనాల పండుగకు రావాలని నీలం మధు ముదిరాజ్ గ్రామస్తులను మర్యాదపూర్వంగా కలిసి అమ్మవారిని దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు తెలియజేశారు. ఒక బహుజన బిడ్డగా గుళ్ళు, గోపురాలకు తొట్టెల పలహారం బండికి నిమిత్తముగా 50 వేల రూపాయలు గ్రామస్తులకు అందజేశారని మండల ముదిరాజన సంఘం అధ్యక్షుడు గ్యారాల మల్లేష్ తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ అడగకుండానే ఎంతో గొప్ప ప్రమాతో మా గళ్లు, గోపురాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ కు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళాల ఉంటాయని, మా వంతు సహాయ సహకారాలు కూడా ఎప్పటికీ అందిస్తామని, ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారబోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనంతరం గోపాల్, ఎల్లబోయిన వెంకటేష్, దప్పురాజు, వార్డు సభ్యులు, విద్యా కమిటీ చైర్మన్ ఎర్రోళ్ల శంకర్, టీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జి వెంకటేష్, నర్సగల్లి యాదగిరి, డప్పు ముత్యాలు, పోతరాజు శంకరయ్య, పోతరాజు పోచయ్య, పోతరాజు బాబు, తుండం రాజు, కాలకంటి రమేష్, కాలకంగి కిరణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్లపల్లిలో జండాల పంపిణీ

**నాగల్‌గిద్ద, ఆగస్టు 12, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని శుక్రవారం మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో జాతీయ జండాలను పంపిణి చేశారు. వజ్రోత్సవాలను పురష్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జండాలను ఎగరేయాలని వక్తలు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో యువకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, టిఆర్ఎస్వీ నాయకులు భీమన్న, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ సంరక్షణ,పరిశుభ్రతపై ప్రధాన దృష్టి

నాగారం ఆగస్టు12,ప్రభాతవార్త : అంతర్జాతీయ పర్సనల్ కేర్ బ్రాండ్ ది బాడి షాప్ తాజాగా యాంటిఆక్సిడంట్ గుణాలకు పేరొందిన ఎడిల్ వైస్ ఫ్లవర్‌తో కూడిన ట్రాన్స్ వెర్సల్ చర్మసరంక్షణ శ్రేణిని ప్రవేశపెట్టింది.ఎడిల్ వైస్‌లో కనిపించే శక్తివంతమైన సహజ రక్షణ వ్యవస్థలను బాడీ షాప్ తన నూతన శ్రేణిలోకి చేర్చింది.మరింత సుస్థిరదాయక,రీసైకిలబుల్ ప్యాకేజింగ్‌లో లభించే ఈ ఉత్పాదనలు బ్రాండ్ యొక్క ఛేంజ్ మేకింగ్ బ్యూటీ నినాదాన్ని పునరుద్ఘాటిస్తాయి.పలు రకాల క్రీమ్‌లు ఉన్నాయి.స్వీయ సంరక్షణ, పరిశుభ్రత,రక్షణలపై ప్రధానంగా దృష్టి పెడుతుందని విశాల్ చతుర్వేది వెల్లడించారు.

## ఎమ్మెల్యేకు రాఖీలు కట్టిన మహిళలు

**జహీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు రాఖీ పర్వదినాన్ని పురష్కరించుకుని మహిళలు రాఖీలు కట్టి నోటిని తీపి చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, మున్సిపల్ సమావేశ మందిరలో ఎమ్మెల్యేకు రాఖీలు కట్టేందుకు మహిళలు పోటీ పడ్డారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మహిళా నాయకులు బ్రహ్మకుమరి, అనిత, మంజుల, రమాదేవి, మాణిక్యమ్మ, అనుశమ్మ తదితరులు రాఖీలు కట్టారు.

## ఘనంగా మృఖండ జయంతి వేడుకలు

**జహీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పట్టణంలోని మార్కండేయ మందిరంలో శుక్రవారం రాఖీ పూర్ణమి, మృఖండ జయంతిని పురష్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పర్వదినాలను పురష్కరించుకుని ఆలయ ఆవరణలో హోమాలు నిర్వహించారు. పద్మశాలిలు జంధ్యాలను మార్చుకుని కొత్త జంధ్యాలు ధరించారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, సంఘం బాధ్యులు, పద్మశాలిలు పాల్గొన్నారు.

## 14న కిసాన్ మేళ

**పాపన్నపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఈ నెల 14న కిసాన్ మేళ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిఎం కిసాన్ పథకం కోసం ఈ కేవైసి చేసుకోని రైతులు కిసాన్ మేళలోపాల్గొని ఈకేవైసి చేసుకోవాలని మండల రైతులకు సూచించారు. ఈకేవైసి చేసుకుంటేనే ముందు వచ్చే నగదును తమ బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందన్నారు. కిసాన్ మేళను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఓఏ సాయి కిరణ్ వినతి చేశారు.

## వజ్రోత్సవ ర్యాలీ విజయవంతం చేద్దాం

**ఎంపిడిఓ రమేష్‌చంద్రకులకర్ణి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్**

**మునిపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినందున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వజ్రోత్సవ వేడుకలను జరుపుతున్నది. ఇందులో భాగంగా శనివారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు మునిపల్లి చౌరస్తా నుండి బుధేరా వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రమేష్‌చంద్రకులకర్ణి, తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ ర్యాలీకి మండలంలోని చిన్నపెద్ద తేడాలేకుండా సమస్త జనులకు, విద్యార్థులకు, వివిధ సామాజిక గ్రూప్ సభ్యులకు, మండలంలోని ఆయా శాఖల అధికారులకు, మీడియా మిత్రులకు, మండలంలోని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులకు, సేవ సంఘాలు, ప్రజలందరూ వజ్రోత్సవ వేడుకల్లో జాతీయ జెండాలు, ఫ్లకార్డులతో హాజరై 75వ వజ్రోత్సవ వేడుకల ర్యాలీని విజయవంతం చేద్దామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని వారు తెలిపారు.

## సిఎం సహాయ నిధి పేదలకు అండ : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** సిఎం సహాయ నిధి పేదలకు ఎంతో అండగా ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆయన అందజేశారు. చిలుక నారాయణ నిజాంపేటకు రూ.16,000, ముత్తమ్మ భర్త అంజాగౌడ్ వల్లూరుకు రూ.6,000, విఠల్ తండ్రి దౌలయ్య అబ్బెందకు రూ.45,000, యాదు తండ్రి మశ్చేందర్‌కు రూ.30,000, మనోహర్ తండ్రి తుకారం చాంద్‌ఖాన్ పల్లికి రూ.29,000, విఠలమ్మ భర్త రమేష్ సంగారెడ్డిపేట్‌కు రూ.22000, లక్ష్మన్ తండ్రి రాములు పోమ్యానాయ్ తండాకు రూ.15000, సత్తయ్య తండ్రి వెంకయ్య మూసాపేట్‌కు రూ.28000ల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల తెరాస పార్టీ అధ్యక్షులు గంగారాం, నాగల్‌గిద్దా మండల పార్టీ అధ్యక్షులు పండరి యాదవ్, తెరాస నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే పరామర్శ**
నారాయణఖేడ్ మండల పరిధిలోని చల్లగిందా తండాకు చెందిన క్రనెహ్రునాయక్ కూతురు మృతి చెందడంతో శుక్రవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. వీరి వెంట సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీరాఘవరెడ్డి, సిర్గాపూర్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు, నాయకులు అంజయ్య,భూమన్న, యాదవరావు, తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో ఆటల పోటీలు

**చౌటకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఆటల పోటీలను తహసీల్దార్ కృష్ణయ్య ప్రారంభించారు. విద్యార్థులు ఆనందోత్సవాలతో పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, ఎస్ఎంసి చైర్మన్ సత్యగౌడ్, ఎంపిటిసి సభ్యులు సరితా భూపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

## విశ్వశాంతి కోసం మహా పాదయాత్ర

**సదాశివపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:** శ్రావణ మాసం సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ పటాన్‌చెరు వారి ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం పటాన్‌చెరు నుండి బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయం వరకు జరిగే 15వ మహా పాదయాత్రకు మా ఆహ్వానం. ఈ నెల 14వ తేదీ ఆదివారం ఉదయం 8గంటలకు పటాన్‌చెరు పట్టణం, జెపి కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి మహా పాదయాత్ర ప్రారంభమై బొంతపల్లి శ్రీ వీరభద్రస్వామి ఆలయం వరకు చేరుకుంటుంది. విశ్వశాంతి కోసం చేస్తున్న ఈ మహా పాదయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనగలరని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శివశ్రీ బిబిపాటిల్, పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పోరేటర్లు,రాష్ట్ర జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం బాద్యులు పాల్గొన్నారు.కార్యక్రమానికి జిల్లాలోని వీరశైవ లింగా యత్ లు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రావణ శుక్రవారంతో కేతకీలో భక్తుల సందడి

**ఝరాసంగం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా ప్రసిద్ది చెందిన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని దేవిని 108 రకాల గాజులతో అలంకరించి పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రాల నుండి భక్తులు ప్రత్యేక వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుండే ఆలయ ప్రాంగణలో భక్తులు బారులు తీరారు. గర్భగుడిలోకి స్వామి వారి దర్శనం నిమిత్తం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## శంశోద్దిన్‌పూర్‌లో గడ్డి మందు పిచికార

**రాయికోడ్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** శంశోద్దిన్‌పూర్ గ్రామంలో శుక్రవారం ఆయా వార్డులలో మొలచిన గడ్డి ఎండిపోయేందుకు గడ్డి మందును పిచికారి చేయించారు. గ్రామం పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకుని వార్డుల పరిశుభ్రత కొరకు మందును పిచికారి చేయించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజి నర్సింలు, పంచాయితీ కార్యదర్శిలు తెలిపారు.

**ప్రోత్సహించడం అభివృద్ధి చేయడమే లక్ష్యం**

శామీర్‌పేట ఆగస్టు12,ప్రభాతవార్త : బిల్డర్స్ ఆఫ్ టుమారోని ప్రోత్సహించడం అభివృద్ధి చేయడం అనే దాని లక్ష్యంతో లేగో బ్రాండ్ దాని 90వ వార్షికో త్సవం సందర్భంగా ప్లే యొక్క ప్రాముఖ్యత,అవకాశాలను సెలబ్రేట్ చేసుకోవ దానికి అనేక రకాల కార్యక్రమాలను కలిగి ఉంది.లేగో గ్రూప్ ప్రపంచంలోని అతిపెద్ద బొమ్మల కంపెనీలలో ఒకటిగా మారుతుంది.ప్రతి సంవత్సరం మిలి యన్ల మంది పిల్లలను ఆడటానికి ప్రేరేపిస్తుంది.ఓలే తన మొదటి చెక్క బొ మ్మను తయారు చేసిన ఇరవై ఆరు సంవత్సరాల తర్వాత,అతని కుమారుడు గాడ్ ఫ్రెడ్ మనకు తెలిపిన లేగో బ్రిక్‌పై పేటెంట్ పొందాడు.దాని ఇంటర్ లాకింగ్ ట్యూబ్ సిస్టమ్‌తో అంతులేని సృజనాత్మక నిర్మాణ అవకాశాలను అందిస్తుంది.అప్పటి నుండి లేగో ఇటుక బిజీగా ఉంది ప్రాథమిక రంగులలోని కొన్ని సాధారణ ఇటుకల నుండి వినయపూర్వకమైన ఇటుక 18వేల కంటే ఎక్కువ లీగో ఉత్పత్తులకు ఆధారం అయ్యిందని వెల్లడించింది.

### తాండూరు నుంచి హైదరాబాద్‌కు పాదయాత్ర చేపట్టిన శ్రీశైలం


పాద యాత్ర చేపట్టిన శ్రీశైలంకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**పెద్దేముల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా తాండూరు ప్రాంతానికి చెందిన ఓ యువకుడు పాదయాత్ర చేపట్టాడు. వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన శ్రైశైలం శుక్రవారం పట్టణంలోని గాంధిచౌక్ నుంచి హైద్రాబాద్ ట్యాంక్‌బండ్ వరకు పాదయాత్ర చేపట్టాడు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా తాను తాండూరు నుంచి హైద్రాబాద్ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. 75వ సాత్వంత్ర వజ్రోత్సవ వేడుకలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం అమరులైన తిలక్, నేతాజీ ఇంకా ఎందరో మహనుభావులను గుర్తుచేసుకోవలసిన సమయం ఇదని గుర్తుచేశారు. దేశాభివృద్దిలో ప్రతిపౌరుడు బాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర చేపట్టిన శ్రీశైలంకు తాండూరు ఎస్‌టి లియాఫీ ప్రెసిడెంట్ వడ్ల శ్రీనివాస్, ఉదయ్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

### దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : వీరేశం


వేలం పాటలో పాల్గొన్న ఆయా గ్రామాల ప్రజలు

**పెద్దేముల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం తట్టెపల్లి అంబురామన్న దేవాలయ అభివృద్దిలో ప్రతిఒక్కరు బాగస్వాములు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరేశం పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో శుక్రవారం తట్టెపల్లి అంబురామన్న దేవాలయ ఆవరణలో టెంకాయల, పార్కింగ్ వేలం నిర్వహించారు. వేలం పాటలో టెంకాయలు రూ. 50వేలకు తట్టెపల్లి గ్రామనికి చెందిన కంకనాలపల్లి నర్సిములు, పార్కింగ్ రూ. 12,500లకు తీగల రాజ్‌కుమార్ దక్కించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ కమిటి అధ్యక్ష కార్యదర్శులు వీరేశం, యంపిటిసి శంకర్, వైస్ యంపిపి లక్ష్మన్, వెంకటయ్య తదితరులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ది విషయంలో కమిటీ నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రామలక్ష్మణుల విగ్రహాలకు దాతలు ముందుకు రావాలని విన్నవించారు. అంబురామన్న జాతరకు విచ్చేసే భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెలసిన అంబురామన్నను దర్శించి స్వామి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

### ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి


వార్డులో జాతీయ జెండాను అందజేస్తున్న కౌన్సిలర్ రఘు.

**తాండూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ పిలుపుమేరకు ఆజీది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని 26వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మాంకాల్ రాఘవేందర్ తెలిపారు. శుక్రవారం వార్డులో ఇంటింటికి జాతీయ జెండాలను అందజేశారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్‌బసప్ప, మున్సిపల్ అధికారి శ్రీనివాస్, ఆర్‌పి అన్నపూర్ణ, జవాన్ వీరన్నలతో కలిసి కౌన్సిలర్ రాఘవేందర్ వార్డు ప్రజలకు జాతీయ జెండాలను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, ప్రశాంత్, దినేష్, కోట ప్రసాద్, వీరు, శివ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నారాయణ్‌రెడ్డి

**పెద్దేముల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల టిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్. నారాయణ్‌రెడ్డి అన్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు పెద్దేముల్ మండలం మారెపల్లి కస్తూర్బాగాంధి గురుకుల పాఠశాలలో తలిదండ్రులు లేని విద్యార్థినులకు ఆయన ఆర్థిక సహాయం అందజేసారు. అనంతరం విద్యార్థినులు నాయకులకు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎస్. నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆదిశగా ముందుకు సాగితే విజయం తప్పనిసరి వరిస్తుందని అన్నారు. మానసికంగా ఎవరు కుంగిపోకుండా ఆత్మస్థైర్యంతో కష్టంతో పాటు ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని, విద్యార్థులను ఉన్నత స్థానానికి చేర్చే భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేజీబివి ప్రిన్సిపాల్ రాజేశ్వరి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు క్రిష్ణగౌడ్, గాజీపూర్, మారెపల్లితాండా సర్పంచ్‌లు వీరప్ప, పాండునాయక్, పెద్దేముల్ టిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనగాం ముకుందర్‌రెడ్డి, శిబ్లి, ప్రజాబంధు మండల కోఆర్డినేటర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎస్. నారాయన్‌రెడ్డి

# ఘనంగా రాఖీ పండుగ


రక్షబంధన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు.


కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.


బషీరాబాద్ మండలంలో కెసిఆర్ చిత్రపటానికి రాఖీ కడుతున్న ప్రజాప్రతినిధులు


తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

**తాండూరులో**

**తాండూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** సంఘటిత సమాజమే మన దేశానికి రక్షగా నిలుస్తుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మఠం చంద్రశేఖర్, ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్దిక్ ప్రముఖ్ కట్టా ప్రభాకర్ అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబ్ధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మఠం చంద్రశేఖర్, ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్దిక్ ప్రముఖ్ కట్టా ప్రభాకర్, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. రక్షాబంధన్ విశేషాలను వివరించారు. తరతరాలుగా సనాతన ధర్మం మనకు అందించిన సంస్కారాలను వచ్చే తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. సంఘటిత సమాజమే మన దేశానికి రక్ష అని అన్నారు. అనంతరం నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనందరం కలిసి దేశానికి ధర్మానికి రక్ష అని ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు తలారి గోపాల్, సంగమేష్, లక్ష్మీకాంతరావు, కృష్ణకుమార్, వివిద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**బషీరాబాద్ మండలంలో**

**బషీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాఖీ పండగను పురస్కరించుకొని బషీరాబాద్ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాఖీ పండగ కార్యక్రమంలో ఎంపిపి కరుణ పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి రాఖీ కట్టారు. అనంతరం మండల ఎంపిడివో రమేష్, ఎస్ఐ అన్వేష్ రెడ్డి కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల విద్యార్థుకు రాఖీలు కట్టారు. అక్కడి నుండి పంచాయతీ కార్యాలయానికి వెళ్ళి స్థానిక మహిళలతో కలిసి రాఖీ పండగాను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ సర్పంచ్ పర్వీన్ బేగం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కోఆప్షన్ మెంబర్ రజాక్, ఎపిఎం పద్మారావు, ఐకేపి మహిళా సిబ్బంది తదితరులు ఉన్నారు.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం ఘనంగా రక్షాబంధన్‌ను జరుపుకున్నారు. రాఖీ పండుగ సందర్బంగా చెల్లెల్లు అన్నలకు, అక్కతమ్ముళ్ళకు ఒకరికొకరు రాఖీ కట్టుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అక్కాచెల్లెల్లకు అన్నాతమ్ములు తమకు తోచిన కానుకలు అందజేసారు. పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల అధికారులకుమహిళలు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మయ్య, మండల తహసిల్దార్ మహేష్, ఎస్ఐ అబ్దుల్ రవూఫ్, ఆర్ఐ రాజీరెడ్డి పాల్గొన్నారు.

**పూడూరు మండలంలో**

**పూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధం జన్మజన్మల సంబంధం, జాబిలమ్మకిది జన్మదినం అనే భావనతో జరుపుకునే రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్)పండుగను శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో సోదర, సోదరీమణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా కేవలం రక్త సంబంధీకులకే కాకుండా కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరు ఎల్లవేళలా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ అన్నలకు చెల్లెళ్లు, తమ్ముళ్లకు అక్కలు నుదుట తిలకం దిద్ది, రాఖీలు కట్టి, స్వీట్లు పంచుకున్నారు. రాఖీలు కట్టేందుకు ఇంటికి వచ్చిన ఆడపడుచులకు తమ సోదరులు పాదాభి వందనాలు చేస్తూ తమకు తోచిన విధంగా నగదుబహుమతితోపాటు చీరలను అందజేశారు. ఈ సందర్భవంగా రాఖీలు, స్వీట్‌హౌస్ షాపుల్లో గిరాకి రద్దీగా ఉండడంతో. రాఖీల ధరలు అమాంతం పెంచేశారు.

**బొంరాస్‌పేట్ మండలంలో**

**బొంరాస్‌పేట్, ఆగస్టు12ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా మహిళాలు ఘనంగా రక్షబంధన్ పండును జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రక్షబంధన్ పండుగ, సోదరులు చేపట్టే ప్రతిపనిలో విజయం సాధించాలని కోరుకుంటూ నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనందరం దేశానికి ధర్మానికి రక్ష అంటూ మహిళాలు రాఖీపండుగను జరుపుకున్నారు. అన్నాకు చెల్లికి మధ్య ప్రేమానుబంధాలతో ముడిపడినది రక్షబంధన్.

**కొడంగల్ మండలంలో**

**కొడంగల్ రూరల్, ఆగస్టు, 12 (ప్రభాతవార్త):** అన్నాచెల్లెళ్లు, అన్నదమ్ముల ఆత్మీయ, అనురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని అన్నారం, చిన్ననందిగామ సర్పంచ్‌లు టి. అనిత, టి. సావిత్రమ్మతోపాటు మహిళా ప్రజాప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్‌ను పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ సోదరీమణులు, సోదరుల ఆత్మీయ, అనురాగాలకు రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రజలు ఆనందోత్సహాలతో రాఖీ పౌర్ణమి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుయాదవ్, సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్, చిన్నా, నాయకులు బాల్‌రాజ్, టి. సాయిలు, రమేశ్‌బాబు, యం. మల్లయ్య, పకీరప్ప, యం. వెంకటయ్య, నరేశ్‌గౌడ్, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

**కోట్‌పల్లి మండలంలో**

**కోట్‌పల్లి ఆగస్టు, 12 ప్రభాతవార్త;** మండలంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మోత్కుపల్లి, నాగసాన్‌పల్లి, రాంపూర్, జిన్నారం, కరీంపూర్, బార్వాద్, తదితర గ్రామాలల్లో శుక్రవారం నాడు రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయానే ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసి పండుగ వేడుకలు జరుపుకున్నారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే పండుగ రాఖీ పండుగ అన్న చెల్లెలు, తమ్ముడు అక్కకు, అనుబంధానికి గుర్తుగా ప్రత్యేక గుర్తుగా రాఖీ పండుగ చెప్పుకుంటారు. అన్న చెల్లెలు, అన్న తమ్ముడులకు రాఖీలు కట్టారు. అన్నాచెల్లెలకు, అక్కాలకు పేగు బంధం ప్రేమను రాగాలకు పెంచే రోజు రాఖీ పండుగ ఈ పండుగ రోజున అన్నా తమ్ముల్లు, అక్కా చెల్లెలుకి జీవిత కాలం ఒకరికి ఒక్కరు రక్షణగా కవచంతో భరోసా ఇచ్చుకునే పండుగే రక్షాబంధన్.. ఇంటి ఆడ బిడ్డలకు ఎంతటి కష్టం వచ్చిన నేనున్నాను అని దైర్యం ఇచ్చి తన కష్టాన్ని క్షణంలో మరిపించే పదం అన్నా తమ్ముడు, అమ్మ పంచిన ప్రేమతో అన్ని సమయాల్లో అండగా నిలిచి తల్లిలా మంచి కోరేది మన అక్క చెల్లెలు.. అలా ఏనుగు అంత దైర్యం ఇచ్చే ప్రతి అన్న తమ్ముడుకి అలాగే తల్లిలా అన్నా తమ్ముడులకు అలాగే తన ప్రేమను పంచుతూ వారి మంచిని కోరే చెల్లెలకు అక్కలకు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్‌లు తినిపించుకున్నారు.


పూడూరు మండలం కడ్మూరులో అన్నా, తమ్ముళ్లకు రాఖీ కడుతున్న చిన్నారులు


సోదరునికి రాఖీ కడుతున్న చెల్లెలు


రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు


,మోత్కుపల్లి గ్రామంలో తమ్ముడుకి రాఖీ కడుతున్న అక్క

# స్వాతంత్ర్యోద్యమ స్పూర్తితో ముందుకు సాగుదాం

**మేడిపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమిస్తూనే, అందరికీ సమాన విద్య అందించే దిశగా రాజీలేని పోరాటం చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్ట లక్ష్మన్ పేర్కొన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) 87వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉప్పల్ డిపోవద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా పీర్జాదిగూడ నగరంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంవద్ద ఏఐఎస్ఎఫ్ జెండాను పుట్ట లక్ష్మణ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం రాకపూర్వమే ఆవిర్భవించి భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమే నన్నారు. 1936లో ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలోని బెనారస్ యూనివర్సిటీలో ఆగస్టు 12న ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాల్లో చుకుగ్గా పాల్గొంటుందన్నారు. నిరంతరం విద్యార్థుల హక్కులను కాపాడేందుకు ముందుండి ఉద్యమిస్తామన్నారు. స్వాతంత్ర్యోద్యమ స్పూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు నాగజ్యోతి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.డీ. అన్వర్, సహాయ కార్యదర్శి చిన్నా, మేడిపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు అరవింద్, హరీశ్, జిల్లా నాయకులు నరేష్, రాజు, ఆదర్శ్, సిద్దు, అభిరెడ్డి, సాయి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ ఉప్పల్ డిపోవద్ద జెండాను ఆవిష్కరిస్తున్న పుట్ట లక్ష్మణ్ తదితరులు

### వెంకటేష్ గౌడ్‌కు రాఖీ కట్టిన సోదరి ప్రేమలత


వెంకటేష్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న సోదరి

**శంషాబాద్ ఆగస్టు12, ప్రభాతవార్త :** నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ శంషాబాద్ మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్‌కు ఆయన సోదరి శుక్రవారం రాఖీ కట్టారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అనుబంధానికి ప్రతిరూపమైన రక్షాబంధన కార్యక్రమం రోజు ప్రేమానురాగాలతో సోదరితో రాఖీ కట్టించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ప్రతి సోదరి తన సోదరుడు సుఖసంతోషాలతో గౌరవంతో జీవించాలని కోరుకుంటుందని వారి ఆశీర్వాదంతో ముందుకు సాగుతున్నట్లు వెంకటేష్ గౌడ్ వివరించారు. శంషాబాద్ ప్రజలందరికీ ఆయన రక్షాబంధనం శుభాకాంక్షలు తెలిపారు.

### ఘనంగా ఎస్‌టీఎఫ్ఐ 22వ ఆవిర్భావ వేడుకలు


పతాకావిష్కరణ చేస్తున్న సభ్యులు.

**షాద్‌నగర్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :**
దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పాఠశాల విద్య, ఉన్నత విద్య రంగాలు, అందులో పనిచేస్తున్న సిబ్బంది, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎదుర్కొని ప్రయోజనాలను పొందవచ్చేనే సంకల్పంతో నెలకొల్పిన ఎస్‌టీఎఫ్ఐ 22వ ఆవిర్భావ వేడుకలను టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం షాద్‌నగర్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఎస్‌టీఎఫ్ఐ పతాకావిష్కరణను జిల్లా కార్యదర్శి కె. వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పలువురు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పలువురు మాట్లాడుతూ... ప్రధానంగా పాఠశాల వ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ సంస్థను స్థాపించడం జరిగిందని, ఇప్పటి వరకు మాజీ ఎమ్మెల్సీ డి. రాంరెడ్డి లాంటి వారు ఎందరో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారించారని వారు కొనియాడారు. ఉమ్మడి ప్రయోజనాలు పొందవచ్చేనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఎస్‌టీఎఫ్ఐ ద్వార జాతీయ స్థాయిలో ఎన్నో పోరాటలు చేస్తున్నామని వారు తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ ద్వార రాష్ట్ర సమస్యలపై పోరాడుతూనే జాతీయ స్థాయి అంశమైన సీపీఎస్ రద్దు కొరకు జాతీయ స్థాయిలో జరిగే పోరాటాలకు మద్దతుగా బలమైన పోరాటం చేయాల్సి ఉందని వారు అన్నారు. ఇకపై కూడ ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం మరింత పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి. శివారెడ్డి, ఎన్. నర్సింహులుగౌడ్, ఫరూఖ్‌నగర్, చౌదరిగూడ, కేశంపేట, మండలాల అధ్యక్షులు బి. కృష్ణయ్య, బి. సత్యం, పి. శేఖర్‌గౌడ్, వి. కృష్ణ, కె. రవికుమార్, బి. నర్సింలు, పి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### దొంగయెన్కెపల్లిలో జెండా ఆవిష్కరణ


జెండా ఆవిష్కరణలో బిజెపి అధ్యక్షులు, తదితరులు

**దోమ ఆగస్టు 12 ప్రభాతవార్త :**
75వ స్వాతంత్ర భారత వజ్యోత్సవాల వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని దొంగయెన్కెపల్లి శుక్రవారం గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు శేరి రాంరెడ్డి జాతీయ జెండా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వజ్యోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. భారతదేశంలో నలుమూలల జాతీయజెండా అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో కిష్టారెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రాములు, గోపాల్, అనంతయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు. అందుకు గ్రామస్థాయిలో అన్ని ఏర్పాట్లు

### మహిళల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి

**ఘట్‌కేసర్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం రక్షాబంధన్ సందర్బంగా ఐటి, పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ పిలుపుమేరకు సిఎం కెసిఆర్ చిత్రపటానికి చైర్‌పర్సన్ పావని, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, సల్లూరి నాగజ్యోతి, బండారి వసంత, సిబ్బంది రాఖీ కట్టారు. రాష్ట్ర ప్రభుత్వం 14 లక్షల మంది ఒంటరి, వితంతువు మహిళలతో పాటు 4 లక్షల మంది మహిళా బిడి కార్మికులకు ఆసరా పథకం కింద పింఛన్లు ఇస్తుందని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద 12.87 లక్షల మంది లబ్దిపొందారని, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని ఋణాలు ఇచ్చి ఆర్థికంగా భరోసా ఇచ్చారని, మహిళల భద్రతకు షీటీంలు ఏర్పాటు చేశారని మహిళలను పెద్దన్నగా సిఎం కెసిఆర్ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.


ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి రాఖీ కడుతున్న చైర్‌పర్సన్ పావనియాదవ్

### జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగురవేయాలి

-జడ్పిఫ్లోర్ లీడర్ తన్వీరాజు


ఇంటిపైన జెండాను ఎగురవేస్తున్న జడ్పిటిసి తన్వీరాజు

**శంషాబాద్ ఆగస్టు12, ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో కుల, మతాలకు అతీతంగా ప్రతి భారతీయుడు తన ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా ఎగురవేయాలని జిల్లా జడ్పిఫ్లోర్ లీడర్ నీరటి తన్వి రాజు ముదిరాజ్, పిలుపునిచ్చారు. స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం తమ నివాస గృహంపై కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ జెండాలను ఏర్పాటు చేశారు. భారత జాతీయ గర్వించదగ్గ త్రివర్ణ పతాకాన్ని తెలుగు తేజం పింగళి రూపొందించడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. దేశ స్వతంత్రం కోసం నిర్విరామ పోరాటం చేసి లక్షలాది మంది ప్రాణ త్యాగాలు చేశారని వారి త్యాగాల మూలంగానే నేడు మనం స్వేచ్ఛ వాయువులను పిలుపుస్తున్నామని అన్నారు. త్యాగధనులు పోరాట యోధులను స్మరించుకొని వారికి నివాళులు అర్పించాలని భారతమాత బిడ్డలందరూ సగౌరవంగా జాతీయ జెండాలను ఎగురవేయాలని తన్వీరాజు పిలుపునిచ్చారు.

### స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో కబడ్డీ ఆడిన ప్రజాప్రతినిధులు


అవుశాపూర్ పంచాయతీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో కబడ్డీ పోటీలో పాల్గొని ఆటాడుతున్న సర్పంచ్ వై. కావేరి.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ వై. కావేరి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తహంలో భాగంగా శుక్రవారం ప్రజా ప్రతినిధులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. పంచాయతీ కార్యాయలం వద్ద సర్పంచ్ వై. కావేరి, ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులతో కలిసి రెండు జట్లుగా విడిపోయి కబడ్డీ ఆట ఆడారు. ఈ పోటీల్లో సర్పంచ్‌తో పాటు గ్రామ కార్యదర్శి ఉమాదేవి, వార్డు సభ్యులు కే. వీరేశం, పంచాయతీ కో ఆప్షన్ ఎ. నర్సింహులు గౌడ్, నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి, వై. మశ్చేందర్ రెడ్డి, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు పి. సాయిలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గొడుగోనిపల్లిలో రేషన్ దుకాణం ప్రారంభం

**దోమ. ఆగస్టు 12 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గొడుగోనిపల్లి గ్రామపంచాయతీలో రెషన్ దుకాణం లేనందున గ్రామస్తులు తీవ్రఇబ్బందులు పడ్డారు. రెషన్ దుకాణం దోర్నపల్లి గ్రామంలో ఉండటముతో రెషన్ బియ్యం, సరకులు తీసుకురావడానికి గ్రామస్తులు అవస్తలు పడేవారు. ఈ విషయంపై గ్రామసర్పంచ్ అమృతమ్మ అంజనేయులు పర్గి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా ఎమ్మెల్యే సహాకారంతో డీలర్ శంకర్ గారితో గొడుగోనిపల్లిలో శుక్రవారం రెషన్‌బియ్యం పున: ప్రారంభించినట్లు గ్రామసర్పంచ్ అమృతమ్మఅంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు, గ్రామస్తులు, గోపాల్, యాదయ్య, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, భీమయ్య, రాంచంద్రయ్య, రాములు, వెంకటయ్య, అంజిలమ్మ, పాల్గొన్నారు.


రెషన్ దుకాణం ప్రారంభిస్తున్న సర్పంచ్ అమృతమ్మ ఆంజనేయులు